**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.10-08-2021.**

## ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన విజయవాడ యువతి ఫాతిమా హత్య కేసు మిష్టరీని ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన విజయవాడ పోలీసులు

భూతవైద్యం ద్వారా మానసిక ఆరోగ్యం కుదుటపరుస్తానని నగరానికి చెందిన యువతిని నమ్మించి, తరువాత వివాహం చేసుకుంటానని వంచించి, ఆపై మాయమాటలతో ఆ యువతిని ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి రప్పించి అక్కడ ఆమెను హత్య చేసి నగదు, నగలు దోచుకున్న సంఘటన చోటుచేసుకుంది.

ఈ కేసును ప్రతి ష్టాత్మకంగా తీసుకున్న విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు ప్రత్యేక చొరవ తీసుకుని ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతో నిరంతరం కేసుకు సంబంధించిన విషయాలను సమీక్షిస్తూ కేసు మిష్టరీని ఛేదించి నిందితులను పట్టుకునేందుకు వెస్ట్‌జోన్ ఇన్‌ఛార్జ్ డిసిపి శ్రీ కె.బాబూరావు గారి నేతృత్వంలో వెస్ట్‌జోన్ ఏసిపి డా॥ శ్రీ కె.హనుమంతరావు గారి పర్యవేక్షణలో టూటౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి.కె.ఎన్.మోహన్‌రెడ్డి, ఎస్.ఐ. షబ్బీర్ గార్ల ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని కోణాల్లో ఈ కేసు దర్యాప్తును చేపట్టి, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చేరుకున్న దర్యాప్తు బృందం యువతిని హత్య చేసిన ఇద్దరు నేరస్థులను ది.08.08.2021వ తేదీన అదుపులోకి తీసుకుని, అక్కడ సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరచి విజయవాడ తీసుకురావడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>**

1) ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షహరాన్‌పూర్‌కు చెందిన మహ్మద్ వాసీఫ్ (30)
2) ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షహరాన్‌పూర్‌కు చెందిన మహ్మద్ తయ్యబ్ (29)

**<u>కేసు దర్యాప్తు వివరాలు :</u>**

తొలుత ఈ కేసుకు సంబంధించి తన కుమార్తె ది.09.07.2021వ తేదీ నుండి కనిపించడం లేదంటూ ది.11.07.2021వ తేదీన చిట్టినగర్‌కు చెందిన నజీర్ అహ్మద్ అనే వ్యక్తి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసుగా నమోదు చేయడం జరిగింది. అనంతరం అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేపట్టగా కీలకమైన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి.

*(మిగతా 2వ పేజీలో ...)*

చిట్టినగర్‌లో నివాసం ఉండే తస్నీమ్ ఫాతిమా (21) అనే యువతికి మానసిక స్థితి సరిగా ఉండకపోవడంతో, విజయవాడలోని హాస్పటల్‌లో వైద్యం చేయించినా నయం కాకపోవడంతో ఆమెకు నయం చేయించడానికి ఆమె తల్లిదండ్రులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ వాసీఫ్ అనే భూతవైద్యుడిని ఆశ్రయించారు. ఆమె మానసిక పరిస్థితిని ఆసరాగా చేసుకుని యువతితో పరిచయం పెంచుకుని ఆ పరిచయంతో అప్పటి నుండి తరచూ మహ్మద్ వాసీఫ్ సెల్‌ఫోన్‌లో యువతితో సంభాషిస్తూ ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించాడు. మహ్మద్ వాసీఫ్ మాటలను నమ్మిన యువతి ది.09.07.2021వ తేదీన ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా ఇంట్లో ఉన్న బంగారపు ఆభరణాలను తీసుకుని సికింద్రాబాద్ వెళ్ళి, అక్కడి నుండి రైలులో మహ్మద్ వాసీఫ్ టికెట్ తీయడం ద్వారా డిల్లీకి వెళ్ళగా, అక్కడి నుండి పై ముద్దాయిలు ఇద్దరు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షెహరాన్‌పూర్‌కు తీసుకుని వెళ్ళడం జరిగింది. అక్కడ కేతాకెరీ గ్రామంలో వాసిఫ్ మృతురాలితో కాపురం పెట్టి, అక్కడ వాసిఫ్ మృతురాలితో వివాహం చేసుకుంటానని మాయమాటలు చెప్పి శారీరకంగా కలవడం జరిగింది. ఈ విషయం తెలిసిన మహ్మద్ వాసీఫ్ భార్య గొడవ చేయడంతో, వాసిఫ్ తన స్నేహితుడైన మహ్మద్ తయ్యబ్‌తో కలసి తస్నీమ్ ఫాతిమాను తిరిగి ఇంటికి పంపే ప్రయత్నం చేయగా మృతురాలు వెళ్ళనని అనడంతో ఆమె అడ్డును తొలగించుకోవాలని, మీర్జాపూర్ సమీపంలోని హత్నీకుండ్ జలాశయంలోకి తోసి హత్య చేయడం జరిగింది.

హత్యానంతరం ముద్దాయిలు ఇద్దరు మృతురాలి బంగారు ఆభరణాలను దొంగిలించడం జరిగింది. పై కేసులో నిందితులను కిడ్నాప్, హత్య, సాక్ష్యాలు దొరకకుండా చేయడానికి ప్రయత్నించడం, మృతురాలిపై అత్యాచారం చేయడం, మృతురాలి బంగారపు ఆభరణాలను దొంగిలించడం మొదలైన అభియోగాల క్రింద అరెస్ట్ చేసి, ముద్దాయిల వద్ద నుండి బంగారపు ఆభరణాలు, నేరం చేయడానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని, సెల్‌ఫోన్‌లు, కేసుకు సంబంధించిన వివిధ డాక్యుమెంట్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ కేసు నేర పరిశోధన, నేరస్థుల గుర్తింపు మరియు అరెస్ట్ విషయాల్లో విధి నిర్వహణలో మెరుగైన పనితీరు ప్రదర్శించి, చురుగ్గా వ్యవహరించి ప్రతిభ చూపిన వెస్ట్‌జోన్ ఏసిపి డా॥ శ్రీ కె.హనుమంతరావు, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి.కె.ఎన్.మోహన్‌రెడ్డి, ఎస్.ఐ. షబ్బీర్ మరియు టూటౌన్ పోలీసు సిబ్బందిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్. గారు అభినందించి రివార్డులు ఇచ్చినట్లుగా పశ్చిమజోన్ ఇన్‌ఛార్జ్ డిసిపి శ్రీ కె.బాబూరావు గారు పత్రికా సమావేశంలో తెలియపర్చినారు.

-- xx --